

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం 21 జనవరి 2025 6 పేజీలు






# ఆసరా పింఛన్లు పెరిగేనా..

- సందిగ్ధంలో పెన్షన్ దారులు..!
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నెరవెర్చేనా.....?

2లో..

సూర్య ఎల్లారెడ్డి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆసరా పెన్షన్లు 4000 చేస్తామని గత నవంబర్ నెలలో ఎన్నికల సందర్భంగా టిపిసిసి అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో 6 గ్యారంటీల పథకాలు అమలు చేస్తామని వాగ్దానం చేశారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో విజయం సాధించి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానం ప్రకారం పెన్షన్ 4000 ఇస్తారా.? లేక 2000 ఇస్తారా.? లేక రైతుబంధులాగే పింఛన్లు ఇస్తారా అని పెన్షన్ దారులు అయోమయంలో ఉన్నారు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం 4000 పెంచి తమ హామీని నిలబెట్టుకుంటారా అనే సందిగ్ధంలో పింఛన్దారులు కొట్టుమిట్టాడుతున్నారు తెలంగాణ రాష్ట్రంలో వృద్ధులు , వింతంతువులు. ఒంటరి మహిళలు వికలాంగులు ఇతరులు ఎంతో మంది కి ఆసరాగా నిలిచేవి. ప్రజలు పెన్షన్ కొరకు ఆశగా ఎదురుచూస్తున్నారు.



### రేషన్ కార్డుల కోసం

## దరఖాస్తులు స్వీకరించడం నిరంతర ప్రక్రియ..

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



సూర్య, కామారెడ్డి బ్యూరో

నేటి నుండి 24 వరకు రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఆహార భద్రత కార్డు ( రేషన్ కార్డు), ఇందిరమ్మ ఇండ్ల జాబితాలపై జరిగే గ్రామ, వార్డు సభలకు సంబంధించి విస్తృత ప్రచారం చేయాలని, గ్రామ సభల ఆమోదం పొందాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం ప్రజావాణి అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా, మండల అధికారులతో (మిగతా 2లో)

## ఫీల్డ్ వెరిఫికేషన్ వివరాలు తనిఖీ చేసిన కలెక్టర్



సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చే ందుకు వీలుగా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, రూపొం దించిన వివరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. చందూర్, అక్బర్ నగర్, రుద్రూర్ గ్రామాలను కలెక్టర్ సోమవారం సందర్శించారు. స్థానిక అధికారులతో భేటీ అయ్యి, ఆహార భద్రత (రేషన్) కార్డులు, రైతు భరోసా పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా సేకరించిన వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డుల కోసం (మిగతా 2లో)

### మార్కెట్ యార్డును

## ముట్టడించిన రైతులు

- -15 రోజులుగా సాయా కొనుగోలు యార్డు వద్ద రైతుల పడిగాపులు
- ఎమ్మెల్యే జోక్యం చేసుకొని మార్కెట్ యార్డును తెరిపించాలని డిమాండ్

సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి



కామారెడ్డి జిల్లాలో సోయా రైతులు సోమవారం మార్కెట్ యార్డును ముట్టడించారు. రైతుల వద్ద ఉన్న వేల క్వింటాళ్ల సోయాను కొనుగోలు చేయ కుండా కొనుగోలు కేంద్రం ఎలా మూసివేస్తారని సొసైటీ కార్యదర్శిని ప్రశ్నించారు. దాదాపు రెండు వారాలుగా మద్నూర్ మార్కెట్ యార్డ్ కు సోయాలు తీసుకువచ్చిన రైతులు కొనుగోలు కేంద్ర (మద్నూర్ పిఎసీఎస్) తెరిచే అవకాశం లేకపోవడంతో సోమవారం మార్కెట్ యార్డును ముట్టడించారు. ఉమ్మడి మద్నూర్ మండలం లోని రైతుల మద్నూర్ మార్కెట్ యార్డుకు 50 మంది రైతులు 8 వేల క్వింటాళ్ల సోయాలను అమ్మకానికి తెచ్చిన కొనుగోలు కేంద్రం తెరువక పోవడంతో నిరసనకు దిగారు. ఈ సీజన్ లో గత ఏడాది అక్టోబర్ 7 న సోయా కోనుగోలు కేంద్రంను తెరిచిన అధికారులు 2460 మంది నుంచి 9300 క్వింటాళ్ల సోయాలను కోనుగోలు చేశారు. తరువాత వచ్చిన సోయాలను కొనుగోలు (మిగతా 2లో)



# ఆసరా పింఛన్లు పెరిగేనా...?

**సూర్య ఎల్లారెడ్డి**



పింఛన్ వస్తే మందు గోలీలకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పించింది ఎంతో కొంత రూపాయలు చేతికి వచ్చేవి 200 రూపాయల పింఛన్ నుండి 2000 రూపాయల వరకు పెంచి టిఆర్ఎస్ ప్రభుత్వం అందించింది గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కి 2000 రూపాయల పింఛను 4000 రూపాయల వరకు అందజేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు ఆనాటి పథకం ను చేయూతగా మార్చి గల్లి గల్లి లో ఊరు వాడ పల్లె పట్నం అని తేడా లేకుండా ప్రచారం చేశారు ఆ ప్రచారాన్ని ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీని గెలిపించారు కాంగ్రెస్ పార్టీ అధినేత రేవంత్ రెడ్డి మరి చేయూత పథకం ద్వారా 4000 రూపాయల పింఛన్ అందజేస్తారా.లేదా వేచి చూడాలి మరి కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ ఇచ్చిన ఆరు హామీలలో రెండు హామీలు నిలబెట్టుకుంది ఇప్పటివరకు పింఛన్ పై ఎలాంటి ప్రస్తావన రాలేదు ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిపోయింది ప్రభుత్వం ఇచ్చే చేయూత పథకం కొరకు పింఛన్దారులు ఎదురుచూస్తున్నారు పింఛన్ 4000 ఇస్తారా 2000 ఇస్తారా అని దానిపై ప్రజలు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు రాష్ట్రంలో రైతులకు రైతుబంధు రైతు భరోసా కింద పదిహేను వేల రూపాయలు ఇస్తామని చెప్పి అనివార్య కారణాలతో గతంలో కొనసాగిన విధంగానే రైతుబంధు డబ్బులు వేశారు కానీ ఇప్పటివరకు రైతులకు రైతుబంధు డబ్బులు పడలేదని బ్యాంకుల చుట్టూ వ్యవసాయ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు దీంతో ఆసరా పింఛన్దారులు ఆందోళనకు గురి అవుతున్నారు తమ పరిస్థితి కూడా రైతుల లాగే కొనసాగుతుందేమోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దీనిపై స్పందించి ఒక క్లారిటీ కి రావాలని పెన్షన్ దారులు అంటున్నారు ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అంటున్నారు

# రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించడం నిరంతర ప్రక్రియ..

*(మొదటి పేజీ తరువాయి)*



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 535గ్రామ సభలు, 80 మున్సిపల్ వార్డు సభలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించి రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సంబంధించిన ముసాయిదా జాబితాలను ఆయా సభల్లో వివరించి ఆమోదం తీసుకోవాలని తెలిపారు. పథకాలకు సంబంధించిన అంశాలపై అధికారులకు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామ, వార్డు సమావేశాల్లో అభ్యంతరాలు, ఆక్షేపణలు, చేర్పుల పై వచ్చిన వాటిపై చర్చించాలని సూచించారు. ప్రతీ పథకానికి సంబంధించి ఒక రిజిస్టర్ ఏర్పాటుచేసి నమోదు చేయాలని అన్నారు. గ్రామ, వార్డు సమావేశాల్లో కొత్తగా వచ్చిన దరఖాస్తు లను స్వీకరించి ఆ తదుపరి విచారణ చేయడం జరుగుతు ందని దరఖాస్తు దారులకు తెలియజేయాలని తెలిపారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించడం నిరంతర ప్రక్రియ అని వివరంగా తెలియజేయాలని అన్నారు. పై నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాలను ఆయా మండల అధికారులకు పంపడం జరిగిందని, వాటిని డౌన్ లోడ్ చేసుకోవాలని తెలిపారు. రెవిన్యూ, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి, ఆంగన్ వాడీ లను నియమించుకొని సహాయకులుగా విధులు అప్పగించాలని తెలిపారు. గ్రామ సభల అనంతరం రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా లకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాలను ప్రకటించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి , ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్ నాయక్, అధికారులు పాల్గొన్నారు.


## పోయినది

మండిపల్లి రమేష్ s/o లింగం, గ్రామం హసకొత్తూర్ మండలం కమ్మర్ పల్లి జిల్లా నిజామాబాద్ అనే నేను 10-12-2024 రోజున హసకొత్తూర్ మండలం కమ్మర్ పల్లి వస్తున్న క్రమంలో నా యొక్క పాస్ పోర్ట్ పోయినది. నా పాస్ పోర్ట్ ఎవరైనా దొరికితే ఈ క్రింది నెంబర్ కు సమాచారం ఇవ్వగలరు.

**పాస్ పోర్ట్ నంబర్:- S3668022.**
**Ph.no 93911 58608**

## పోయినది

ఎర్రోల్ల రాజేందర్ s/o లింబాద్రి గ్రామం గోన్ గొప్పుల మండలం భీమ్గల్ జిల్లా నిజామాబాద్ అనే నేను 20-12-2024 రోజున గోన్ గొప్పుల నుండి భీమ్గల్ వస్తున్న క్రమంలో నా యొక్క పాస్ పోర్ట్ పోయినది. నా పాస్ పోర్ట్ ఎవరైనా దొరికితే ఈ క్రింది నెంబర్ కు సమాచారం ఇవ్వగలరు.

**పాస్ పోర్ట్ నంబర్:- Y6739714**
**Ph.no. 7673739552**

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## వేరుపడిన కుటుంబాల రేషన్ కార్డుల

# కల నెరవేరుతున్న వేళ

### - సంబరాలు చేసుకుంటున్న కొత్త జంటలు

**సూర్య కామారెడ్డి బ్యూరో**

**సుమారు 15ఏళ్ల తర్వాత కొత్తగా రేషన్ కార్డులు ఇచ్చేందుకు జిల్లా అధికార యంత్రాంగం ముమ్మరంగా కొత్త జంటల వివరాల సేకరణలో నిమగ్నం అయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిన, రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ జరగకపోవడంతో ఉమ్మడి నిజమా బాద్, కామారెడ్డి జిల్లా ప్రజలు కొన్ని సందర్భాలలో ఇబ్బందులకు గురయ్యారు. అప్పుడు.ఇప్పుడు అంటూ గత పాలకులు కాలయాపన చేయడం మినహా. కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వలేదు.**

గత 20 సంవత్సరాలుగా ఉమ్మడి కుటుంబాలలో అనేక విభజనలు జరగడం.. రకరకాల అవసరాలకు రేషన్ కార్డు ప్రాతిపదిక కావడం.. వల్ల వాళ్ళ కుటుంబాలు ఇబ్బందులకు గుర య్యాయి. గతంలో పలుమార్లు.. రేషన్ కార్డులు ఇస్తామని చెప్పడంతో చాలామంది దరఖాస్తు చేసుకున్నారు. కానీ, ఆదరఖాస్తులు అన్ని మూలకు పడిపోయాయే. తప్పు.. ఒక్కరికి కొత్తగా రేషన్ కార్డు వచ్చిన సందర్భాలు లేని లేవు 15ఏండ్ల తర్వాత కార్డులు జారీ చేయడం గొప్ప విషయమే, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం గత ప్రభుత్వం రేషన్ కార్డ్ విషయంలో ఏనాడు తీసుకున్న దాఖలాలు లేవు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు అచ్చేందుకు ఆగమేఘాలపై ఏర్పాట్లు చేస్తోంది.



**అర్హులందరికీ రేషన్ కార్డులు.. అందిస్తామని అంటుంది**

కొత్తగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డులు ఇచ్చేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధికారులు సన్నద్ధం అవుతున్నారు. ఇటీవల జరిగిన కుటుంబ సర్వే, ఆన్ లైన్ వచ్చిన దరఖాస్తుల వివరాలను అధికారులు ముమ్మరంగా సేకరిస్తున్నారు.. ఈ దరఖాస్తు బరిలో అర్హుల జాబితాను ప్రకటించి .ఇంకా ఎవరికైనా కార్డులు రాకుంటే ఆయా తేదీలలో నిర్వహించే గామ సభలలో దరఖాస్తులు స్వీకరించి కొత్త రేషన్ కార్డులను కేటాయిస్తారు. ఈ ప్రక్రియను నిరంతరం కొనసాగించేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అధికారులు చెబుతున్నారు.పాత కార్డులు అలాగే ఉంటాయి. ఇంతవరకు ఉన్న పాత రేషన్ కార్డులలో కోతలు విధించకుండా యధావిధిగా కొనసాగించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఉమ్మడి జిల్లా అధికారులు కొత్తగా కేటాయించే రేషన్ కార్డుల పూర్తిస్థాయి వివరాలు తెలుసుకునేందుకు సర్వే చేస్తున్నారు. రాష్ట్రంలో పెళ్లిచేసుకుని వున్న దంపతులు, కొత్త జంటలుగా మారి కిరాయి ఇళ్లలో నెట్టుకొస్తున్నారు కొత్త రేషన్ కార్డులు ఎప్పుడు వస్తాయా అన్న ఆశతో ఎదరుచూస్తున్నారువేరుపడిన ఉమ్మడి కుటుంబాలుఏర్పాటు ప్రకటపైననే దృష్టిగతంలో దరఖాస్తు చేసుకున్నా జారీ చేయని ప్రభుత్వాలుపాత రేషన్ కార్డు దారులు కొనసాగనున్న నిరంతరప్రక్రియ సమయంలో ఉమ్మడిగా ఉన్న కుటుంబాలు వేరైతే, వారికి కొత్తగా రేషన్ కార్డులను కేటాయించే అవకాశాలు ఉన్నాయి.విస్తృత ప్రచారం.చేస్తున్నారుకొత్త రేషన్ కార్డుల కేటాయింపుపై ఉమ్మడి జిల్లాలో అధికార యంత్రాంగం విస్తృత ప్రచారం చేస్తోంది. ఇప్పటికి అర్హుల వివరాలను సేకరించి జాబితాలను రూపొందించారు. ఈ జాబితాలలో పేర్లు లేనియెడల, కొత్తగా గ్రామసభలలో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని ప్రచార సాధనాల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నారు. నెటి నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో జాబితాలలో పేర్లు లేని వారి నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు ఈ. ప్రక్రియ ముగిసిన తర్వాత కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తారు. అందుకోసం ప్రభుత్వాలు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశాయి.

## ఫీల్డ్ వెరిఫికేషన్ వివరాలు తనిఖీ చేసిన కలెక్టర్

*(మొదటి పేజీ తరువాయి)*

వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, కుటుంబ సభ్యుల ఆధార్ నెంబర్ ద్వారా వారి పేర్లు ఎక్కడైనా రేషన్ కార్డులో ఉన్నాయా లేవా అన్నది నిర్ధారించుకోవాలని సూచించారు. అక్బర్ నగర్ శివారులోని భూములతో పాటు, రుద్రూర్ బస్టాండ్ వెనుక భాగాన 897 నుండి 957 వరకు గల సర్వే నెంబర్లలోని భూములకు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎలాంటి పంటలు సాగు చేయకుండా వ్యవసాయేతర అవసరాలకు భూములను వినియోగిస్తుండడాన్ని, లే అవుట్ చేసి ప్లాట్లుగా మార్చడాన్ని గమనించిన కలెక్టర్, అధికారులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ యోగ్యంలో లేని భూములను పక్కాగా గుర్తించాలని, క్రాప్ బుకింగ్, భువన్ యాప్ ల సహాయంతో వెరిఫికేషన్ చేయాలన్నారు. అధికారులు సేకరించిన క్షేత్రస్థాయి వివరాలతో కూడిన రిజిస్టర్లను తనిఖీ చేసి, గ్రామ సభల నిర్వహణపై సూచనలు చేశారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా పకడ్బందీగా గ్రామ సభలు నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, చందూర్ ఎంపీడీఓ నీలావతి, తహసీల్దార్ శాంతా, ఇతర అధికారులు ఉన్నారు.

## మార్కెట్ యార్డును ముట్టడించిన రైతులు...

*(మొదటి పేజీ తరువాయి)*

చేయకపోవడంతో దాదాపు 15 రోజులుగా మార్కెట్ యార్డు వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. ప్రభుత్వం వెంటనే సోయాల కొనుగోలు కేంద్రంను తెరువాలని ఈ విషయంలో ఎమ్మెల్యే జోక్యం చేసుకుని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రజావాణిలో 118 దరఖాస్తులు

**సూర్య, కామారెడ్డి బ్యూరో**



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజలు పలు సమస్యలపై ప్రజావాణి లో అర్జీలను సమర్పించడం జరిగిందని, అట్టి దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి చర్యలు తీసుకో వాలని సూచించారు. భూ సమస్యలు, రైతు భరోసా, గ్రామ సమస్యలు, ఇతర అర్జీలు (118 ) సమర్పించారు. ఈ ప్రజావాణీలో వచ్చిన అర్జీలను పరిశీలించి, ఆయా దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని సూచిం చారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, డి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## - కిసాన్ సెల్ మండల కాంగ్రెస్ నాయకులు జుకంటి సుధాకర్ రెడ్డి

**సూర్య రాజంపేట**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందేలా చూడాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచించారని మండల కాంగ్రెస్ నాయకులు జుకంటి సుధాకర్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి ఆరు గ్యారంటీల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తోందని వాటిని అర్హులకు అందజేసేందుకు అధికారులు క్షేత స్థాయి సర్వే నిర్వహిస్తున్నార న్నారు సంక్షేమ పథకాల అమలు లో ఎలాంటి అపోహ వద్దని కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల అమలు, అభివృద్దే లక్ష్యంగా ప్రజా పాలనే



ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు గత ప్రభుత్వం పదేళ్ళుగా రేషన్ కార్డులు జారీ చేయక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ప్రభుత్వం రేషన్ కార్డుల జారీకి ప్రక్రియ మొదలు పెట్టడంతో సామాన్య ప్రజలు హర్శం వ్యక్తం చేస్తున్నారన్నారు మొదటి జాబితాలో పేర్లు లేని వారు ఆందోళనకు గురికావద్దని మళ్ళీ గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చునని రేషన్ కార్డుల జారీ నిరంతరం కొనసాగనుందని ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల ఫలాలను అర్హులకు అందేలా కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తెలిపారని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిన విధంగా పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు ఈకార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు బెస్తా చెంద్రం మాజీ వార్డ్ నెంబర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇమ్రాన్ అలి. పాలుగోన్నారు.

## స్మశాన వాటికల్లో వసతుల కల్పించాలని మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతి పత్రం

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణంలో ఉన్న శ్మశాన వాటికల్లో వసతులు కల్పించాలని కామారెడ్డి పట్టణాభివృద్ధి సంఘం సభ్యులు సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్, పెద్ద చెరువు వద్ద రెండు హిందూ స్మశాన వాటికల్లో ముండ్ల పొదలు పేరుకుపోయి, నీటి సౌకర్యం, బాత్రూం వసతులు, లైటింగ్ వ్యవస్థ లేక పట్టణానికి సంబదించిన ఏవరైనా మరణిస్తే వారి అంతిమయాత్రలో పాల్గొనటానికి పట్టణ ప్రజలు సరైన వసతులు లేక చాలా ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. కావున ఈ వసతులు యుద్ద ప్రాతిపదికన కల్పించాలని అలాగే 2 వైకుంఠరథలు కూడా మున్సిపల్ తరపున సమకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ అభివృద్ధి సదరు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## మైనార్టీ పాఠశాల మరియు కళాశాలలో దరఖాస్తులకు ఆహ్వానం

**సూర్య రెంజల్ :**

మండలంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాలలో దరఖాస్తులకు ఆహ్వానం పలకడం జరుగుతుందని ప్రిన్సిపల్ అర్షియా నజుమా తెలిపారు. ప్రకటనలో తెలుపుతూ.... మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఐదవ తరగతి లో ప్రవేశాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆరవ తరగతి నుండి 8వ తరగతి వరకు కూడా బ్యాక్ లాక్ ఖాళీ సీట్లలో దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. కళాశాలలో విద్యను అభ్యసించేందుకు కూడా దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. https://tmreistelangana.cgg.gov.in లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, మైనార్టీ చెందిన వారు సంబంధిత ధ్రువపత్రాలతో ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## క్యారమ్స్ ఆటతో కనుచూపు మెరుగు

### - జిల్లాజడ్జి సునీత

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఆటపాటలతో ఆనందం పెరిగి,మానసిక ప్రశాంతత చేకూరుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు.సోమవారం జిల్లాకోర్టు ప్రాంగణ ంలోని బార్ సమావేశపు హల్ క్యారమ్స్ ఆటల పోటీలను ప్రారంభించి కొద్దిసేపు క్యారమ్స్ ఆడారు.అనంతరం మాట్లాడుతూ మనుష ులు నిత్యజీవనంలో ఆటపాటలు ఉంటేనే సంతోషాలు వెల్లివిరుస్థాయని తెలిపారు. గణతంత్ర దినోత్సవం జరుపుకోనున్న శు భతరుణంలో బార్ అసోసియేషన్ వివిధ రకాల క్రీడా కార్యక్రమాలు చేపట్టడం ముదావహమని ఆమె కొనియాడారు. క్యారమ్స్ పై ఆడేటపుడు దృష్టికోణం క్యారమ్స్ పై ఉండటం వలన కనుచూపు మెరుగు పడుతుందని ఆమె తెలిపారు. బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ నిత్యం ఎన్నో ఒత్తిడులు ఎదుర్కొనే న్యాయవాదులు, న్యాయమూర్థులు క్రీడాపోటీలతో స్వా%శీ%తన పొందగలుగుతారని అన్నారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యాక్షుడు రాజు,ప్రధాన కార్యదర్శి వసంత్ రావు,కార్యదర్శి సురేష్ దొన్పల్,క్రీడల కార్యదర్శి పిల్లి శ్రీకాంత్, కోశాధికారి దీపక్,న్యాయవాదులు ఎర్రం విగ్నేష్,మానిక్ రాజు,ఆశ నారాయణ, సుజిత్, రణదీశ్, అరేటి,ప్రభుత్వ న్యాయవాది అమిదాల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ అప్పగింత

**సూర్య ఎల్లారెడ్డి**



సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా బాధితుడు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను గుర్తించి స్వాధీనం చేసుకున్న ఫోన్‌ను ఫిర్యాదు దారుడైన వ్యాపారవేత్త కాపర్తి బాలకిషన్ గుప్తా కు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్కు పిలిపించి అందించినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జా మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామంది బాధితులు వివిధ రకాల మొబైల్ ఫోన్లను పోగొట్టుకు ంటున్నారని ఫిర్యాదులు రాగ వారి ఫిర్యాదు మేరకు సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి గుర్తించి వాటిని స్వాధీనం చేసుకొని బాధితులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి సెల్ ఫోన్లు అందజేస్తున్నమని తెలిపారు. బాధితులు మొబైల్ ఫోన్ల విషయంలో ఆ జాగ్రత్తగా ఉండకూడదు అని మొబైల్ ఫోన్లో ఎన్నో విషయాలు అందులో ఉంటాయని సెల్ఫోన్లో విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు

## తహసీల్దార్ కు వినతి పత్రం ఆనందచేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్

**సూర్య బాల్కొండ**



బాల్కొండ లో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను బాల్కొండ తాసిల్దార్ కి గత కొన్ని రోజులుగా పలు మండలాల్లో చెక్కులను పంపిణీ ఆపకుండా చర్య తీసుకోవాలని వినతి పత్రం సమర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని నెలల క్రితమే రిలీజ్ చేయడం జరిగింది కానీ బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి ఆ చెక్కుల పంపిణీ ప్రక్రియ జరగకుండా చేయడం జరిగింది గత ప్రభుత్వం ఇవ్వాల్సిన చెక్కులను ఇవ్వకపోగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న తరుణంలో బాల్కొండ నియోజకవర్గ గ్రామా లలో స్థానిక శాసనసభ్యులను మీరు ఎందుకు చేయలేదు అని ప్రశ్నిస్తున ్నందున ప్రజలల్లో తిరగలేక చెక్కుల పంపిణీ బహిష్కరిస్తున్నట్లు తనకు తానే చెప్పుకుంటున్నరు. ప్రజలపై రాజకీయాలు ఆపి తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం చేస్తున్న సంక్షేమంలో మీరు భాగస్వామ్యం కావాలి కానీ పేద మధ్యతరగతి ప్రజలపై రాజకీయాలు మంచి కావని విజ్ఞప్తి చేస్తూ ఈరోజు బాల్కొండ తాసిల్దార్ కి షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను ప్రభుత్వం ఇప్పుడు రిలీజ్ చేసిన అదే రోజు లబ్ధిదారులకు అందేలా చూడాలని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందజేయడం జరిగింది అని తెలిపారు.

## రాజంపేట లో ప్రజావాణి కార్యక్రమం

**సూర్య రాజంపేట**



సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల అంశాలపై గ్రామ సభలు నిర్వహించాలన్నారు. ఈ సభలు 2025 జనవరి 21 నుంచి 24 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో రఘురాం, ఎంఏఓ శృతి, నాయబ్ తహసిల్దార్ సంతోష్, ఎంఈఓ పూర్ణచందర్, వెటర్నరీ డాక్టర్ అనిల్ రెడ్డి, డిఆర్డిఏ ఏపీఎం సాయిలు సహా సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఇన్చార్జి మంత్రిని సన్మానించిన శ్రీనివాస్ రెడ్డి

**సూర్య నిజామాబాద్ రూరల్**



జిల్లాకు విచ్చేసిన ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ని గుపన్ పల్లి కీ చెందిన కాంగ్రెస్ నాయకుడు తడకపల్లి శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అలాగే ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి,లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇన్స్ ట్యుట్ లను సందర్శించిన దక్షిణ ప్రాంగణ విద్యార్థులు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక బి టి ఎస్ చౌరస్తా వద్ద ఉన్న తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని దక్షిణ ప్రాంగణ సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ మొదటి సంవత్సర విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సోమవారం సికింద్రాబాద్ లోని స్వీకర్ హాస్పిటల్ రీహాబిలిటేషన్ సెంటర్ ను సందర్శించారు. హాస్పిటల్ లోని పలు విభాగాలను సందర్శించి అక్కడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హైదరాబాద్ లో ట్రైబల్ కల్చరల్ రీసెర్చ్ మరియు ట్రైనింగ్ ఇన్స్టి ట్యూట్ ను సందర్శించి సంస్థలో అందుతున్న సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. దక్షిణ ప్రాంగణ సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ అధ్యాప కుడు డాక్టర్ వీరభద్రం ఆధ్వర్యంలో విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటన చేశారు.

## నేటి నుండి మండలంలో గ్రామ సభలు: ఎంపీడీవో

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని 18 గ్రామ పంచాయతీల పరిధిలో నేటి నుండి ఈనెల 25వ తేదీ వరకు ఆయా గ్రామా లలో గ్రామ సభలను నిర్వహించడం జరుగు తుందని, ఎంపీడీవో రాజు కిరణ్ రెడ్డి చెప్పారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, నుతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అర్హులను ఎంపిక చేసేందుకు గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని, జాబితాలో లేని రేషన్ కార్డులు లబ్ధిదారులు మరోసారి దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని అర్హులైన వారు ఉపయోగించుకోవాలని గ్రామ సభలకు అన్ని శాఖల అధికారులు హాజరవుతారని, మండల ప్రజలు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మండలంలో నేటి నుంచి గ్రామ సభలు

**సూర్య రెంజల్**

మండలంలోని 17 గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి వెంకటేష్ జాదవ్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వం అందిస్తు న్నటువంటి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు అందించేందుకై గ్రామ సభలను నిర్వహించి ఎంపికను చేయటం జరుగుతుందని తెలిపారు. నేడు అంబేద్కర్ నగర్, బాగేపల్లి, దండిగుట్ట, బోర్గం గ్రామాలలో, 22 తేదీన దూపల్లి, కళ్యాపూర్,కందకుర్తి, కిసాన్ తాండ, 23వ తేదీన కూనేపల్లి, మౌలాలి తండా, నీలా, పేపర్ మిల్, 24వ తేదీన రెంజల్, సాఠాపూర్, తాడి బిలోలి వీరన్న గుట్ట, వీరన్న గుట్ట తండా, గ్రామాలలో గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశంలో గ్రామంలోని అర్హులైన ప్రజలు సమావేశాలకు హాజరుకావాలని తెలియజేశారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని శెట్పల్లి గ్రామంలో సోమవారం సీసీ రోడ్డు పనులను లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ ప్రారంభించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశానుసారం గ్రామంలోని ఎన్ఆర్ఈజీఎస్ పథకం నిధుల నుండి 5 లక్షల రూపాయల వ్యయంతో గ్రామంలో సిసి రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు,టిపిసిసి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దిన్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, మండల యూత్ అధ్యక్షుడు సుప్పాల రాజు, లింగంపేట్ టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, కోఆర్డినేషన్ సభ్యుడు భాస్కర్ గౌడ్,ఏఎంసీ డైరెక్టర్లు గోపాల్,పూల్ సింగ్,కాంగ్రెస్ నాయకులు, సత్యం శ్రీనివాస్,ఏదుల్, రాజేశ్వర్ గౌడ్,శివలాల్, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి యజమానికి మత్తు మందు ఇచ్చి సొత్తు కాజేసిన నిందుతులకు జైలు శిక్ష, జరిమానా

### - జిల్లా ఎస్ పి

సూర్య కామారెడ్డి క్రైమ్

ఇంట్లో కిరాయి గా ఉండి ఇంటి ఓనర్ కు మత్తుమందు ఇచ్చి సొత్తు కాజేసిన భార్యాభర్తలకు జరిమానా తో పాటు శిక్ష విధించినట్లు జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భర్తకు మూడు సంవత్స రాలు జైలు శిక్ష మరియు జరిమానా భార్యకు 1 సంవత్సరం జైలు శిక్ష మరియు జరిమానా జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికీ శిక్షలు తప్పవు అని జి ల్లా ఎస్పీ శ్రీమతి సింధుశర్మ అన్నారు.తేదీ 01.10.2018 నాడు ఫిర్యాదు అయిన కళ్యాణి ఇంద్రమ్మ వయసు 60 సంవత్సరాలు గ్రామం ఎల్లారెడ్డి నివాసరాలు. వృద్ధులైన ఇంద్రమ్మ మరియు కళ్యాణి శంకరయ్య బార్యభర్తలు ఇద్దరు కలిసి వారి ఇంట్లో నివాసం వుంటున్నారు. తేదీ: 24.9.2018 రోజున బట్టలు అమ్ముకునే వ్యక్తులగా నటించి నిందితులు ఇద్దరూ భార్యాభర్తలు వచ్చి ఇల్లు కిరాయికి కావాలని చెప్పి కిరాయి వున్నారు. ఒక వారం రోజుల తర్వాత నమ్మించి రెండు బాటిల్ల కల్లు తీసుకొని వచ్చి రాత్రి ఒక మత్తు మందు కలిపిన బాటిల్ ఇంటి యజమనికి ఇచ్చి ఇంకో బాటిల్ తీసుకొని వెళ్ళినారు .మరుసటి రోజు ఉదయం లేచి చూసే సరికి ఇంటి యజమాని అయిన కళ్యాణి శంకరయ్య నోటి నుండి నురుగు కారుతు చనిపోయి వున్నాడు, ఇంటి యజమాని బార్య అయిన కళ్యాణి ఇంద్రాయమ్మ మెడలో పుస్తెలతాడు మరియు కమ్మలు దొంగలించబడి నవి మరియు బీరువా పగులగొట్టి డబ్బులు తీసునిపోయినారు. కొత్తగా కిరాయి వచ్చిన బార్యబర్తలు ఇద్దరు కూడా కనిపించలేరు. వీరిపై అనుమానం వచ్చి మృతుని బార్య ఫిర్యాది మేరకు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగినది. ఈ దొంగతనం కేసు పరిశోధనలో భాగంగా గ్రామస్తులను, ఇతర గ్రామస్తులను విచారించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి గుంటూరు జిల్లా కు చెందిన గుంజి వెంకటేశం అలియాస్ గణేష్ మరియు గుంజి దివ్య అలియాస్ లక్ష్మి నేరస్తునిగా



గుర్తించి అరెస్టు చేయడం జరిగింది.కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి దొంగలించిన విషయం రుజువు కావడంతో గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ %జష్త్ర. ఎ.=.=% వర ప్రసాద్ నిందుతునికి మూడు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు 4000 /- రూపాయల జరిమానా మరియు బార్య అయిన గుంజి దివ్య అలియాస్ లక్ష్మికి 1 సంవత్సరం జైలు శిక్ష మరియు 4000 /- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది. ఈ కేసును సరియగు పద్ధతిలో విచారణ చేసిన అప్పటి ఎల్లారెడ్డి సిఐ సుధాకర్, యస్ ఐ ఉపేందర్ రెడ్డి ప్రస్తుత పోలీసు తరపున వాదనలు వినిపించిన పీపీ రాజగోపాల్ గౌడ్ , కోర్టు లో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత సిఐ రవీంద్ర నాయక్, ప్రస్తుత ఎస్ఐ మహేష్ , కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ టి. మురళి, కోర్ట్ కానిస్టేబుల్ సాయిలు లను జిల్లా ఎస్పీ సింధు శర్మ అభినందించారు.

## భారత రాజ్యాంగం 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నీలం చిన్న రాజులు

సూర్య కామారెడ్డి



భారత రాజ్యాంగము 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పిలుపుమేరకు సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమా లలో భాగంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యశాల నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం యొక్క 75 సంవత్సరాల వేడుకలను జరుపుకోవడానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు %యజూ%నడ్డా గారి ఆదేశాల మేరకు 'సంవిధాన్ గౌరవ్ అభియాన్' నిర్వహించబడుతుందనీ అన్నారు. ఈ వేడుకల ద్వారా, భారత రాజ్యాంగ నిర్మాత గౌరవనీయులు శ్రీ డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారికి భారీ ఎత్తున నివాళులర్పించడంతో పాటు భారత రాజ్యాంగ విలువలు మరియు సూత్రాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించబడుతుందని అన్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 26 నవంబర్ 2015న తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించింది. అప్పటి నుండి ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటూ మనం రాజ్యాంగాన్ని గౌరవించుకుంటున్నాం అని అన్నారు.బీజేపీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నిన్న నేడు అన్ని జిల్లా కేంద్రాల్లో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యశాలలు నిర్వహించామని జనవరి 26 వరకు కార్యక్రమాలు నిర్వహించి రాజ్యాంగ గొప్పదనం గురించి ప్రతి ఒక్కరికీ తెలియజేయటానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ నరేందర్, నాయకులు నంది వేణు, రవీందర్,రాజు, రమేష్ రెడ్డి, శ్రీనివాస్,రాజగోపాల్, బాలమణి,మల్లేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకరిపై కేసు నమోదు రిమాండ్ కు తరలింపు

సూర్య రెంజల్ :

భార్యపై హత్యయత్నానికి పాల్పడిన వ్యక్తిని పై కేసు నమోదు చేసి,రిమాండ్ తరలించినట్లు ఎస్సై ఈ సాయన్న తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళితే రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామానికి చెందిన ఫర్జానా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఫిర్యాదురాలైన భర్త ఫారుక్ పటేల్ మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా బోకర్ గ్రామానికి చెందిన ఆయనతో 11 సంవత్సరాల కింద వివాహం జరిగిందని, గత ఆరు నెలల నుండి మద్యానికి బానిసై నిత్యం గొడవ పడుతుండడంతో, ఇంట్లోకి డబ్బులు ఇవ్వకుండా పిల్లల పరిస్థితి పట్టించుకోకుండా పోవడంతో, తన తల్లి గారి ఇల్లు అయినా కందకుర్తికి వచ్చిన ఉండగా 19 తేదీ సాయంత్రం సమయంలో గొడవ పడి, బూతులు తిట్టి కొట్టి బ్లేడుతో గొంతు కోసే ప్రయత్నం చేయడంతో చనిపోయే స్థితిలో ఉండగా కుటుంబీకులు ఆసుపత్రికి తరలించాలని ఆమె పేర్కొన్నారు. తన భర్త పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు పేర్కొన్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని వ్యక్తిని రిమాండ్ తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## ఫిబ్రవరి 7 మాదిగల మహాప్రదర్శనను విజయవంతం చేద్దాం

### - దరువు అంజన్న

సూర్య కామారెడ్డి06



మహా ఆది జాంబవంతు వారసులైనలైన మాదిగలు ఎంతో వెనుక బాటుతనానికి గురవుతున్నారని అందుకే ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేసి దళితవాడ బతుకుల్లో వెలుగులు నింపాలని దరువు అంజన్న ఆశాభావం వ కామారెడ్డి పట్టణంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో బీసీ కవులు కళాకారులు మేధావుల ఐక్యవేదిక కన్వీనర్ దరువు అంజన్న మాట్లాడుతూ, గత 30 సంవత్సరా లుగా జరుగుతున్న మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఒక నిరంతర పోరాట మని, ఈ పోరాటంలో ఎందరో వీర మరణం చెందారని వారి మరణం వృధా కాదని త్వరలో జరగబోయే ఎస్సీ వర్గీకరణ దానికి తార్కానమని పేర్కొన్నారు, పోరాటంలో ఒదిన సురేందర్ మాదిగ భారతి మాదిగకు జోహార్ జోహార్లు అర్పించారు, సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ చేయడం సమంజసం అని చెప్పిన, కమీషన్లు సైతం ఎస్సీ వర్గీకరణ జరగాలని పేర్కొన్న, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ప్రకటించడం లేదని అందుకే తప్పక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి ఎస్సీ వర్గీకరణను అధికారికంగా ప్రకటించాలని ఆయన కోరారు.ప్రముఖ రచయిత మోహన్ బైరాగి మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ నూటికి నూరుపాళ్ళు ప్రజాస్వామిక హక్కుని కనుక దానిని అమలు చేయాలని కోరారు, మందకృష్ణ మాదిగ అన్న అలుపెరుగని సూర్యుని వలె పోరాటం కొనసాగిస్తున్నారని పోరాటం చివరి దశకు వచ్చిందని దానిని ప్రభుత్వాలు అధికారికంగా అమలు చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రేపు దివ్యాంగులను ఎంపిక చేసే శిబిరం ఏర్పాటు.

సూర్య ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని ఆయా మండలాలకు చెందిన దివ్యాంగులను గుర్తించేందుకు స్థానిక మార్కెట్ కమిటీలో దివ్యాంగుల గుర్తింపు ప్రక్రియ రేపు జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ లో బుధవారం ఎల్లారెడ్డి, గాంధారి, తాడ్వాయి,లింగంపేట్, సదాశివ నగర్, నాగిరెడ్డిపేట్, రామారెడ్డి, రాజంపేట్ మండలాల వారికి శరీరక దివ్యాంగుల కొరకు బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్, మూడు చక్రాల రిక్షా, వీల్ చైర్, చంక కర్రలు, చేతి కర్రలు, కృత్రిమ అవయవాలు అలాగే మూగ చెవిటి వారికి శ్రవణ యంత్రాలు హియరింగ్ ఎడ్స్ అందులకు చేతి కర్రలు,ప్రత్యేక మానసిక దివ్యాంగుల కిట్ లను ఎమ్మెల్యే మదన్మోహన్ చేతుల మీదుగా ఇస్తారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు ఈ శిబిరంలో వికలాంగులు మాత్రమే ,హాజరు కావాలని కోరారు వారు మాట్లాడుతూ తప్పని సరిగా సదరం సర్టిఫికెట్ తో పాటు యు డి ఐ డి కార్డు ఉండాలనీ, లేని వారు ఆన్లైన్ సెంటర్ లో అప్లై చేసిన రిసిప్ట్ తీసుకొని రావాలని ప్రతి ఒకరు యూ డి ఐ డి కార్డు తో క్యాంపు కి రాగలరని జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు, దివ్యాంగుల , వయోవృద్ధుల సంక్షేమ శాఖ అలింకో సంస్థ ద్వారా ఎల్లారెడ్డి నియోజకవర్గల వారికీ నిర్వహిస్తున్న ప్రత్యేక నిర్ధారణ శిబిరం అని తెలిపారు ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ హాజరు కావడం జరుగుతుందని తెలిపారు

## ఇందిరమ్మ గ్రామసభలపై అవగాహన

సూర్య,లింగంపేట్



ఇందిరమ్మ భరోస గ్రామ సభలపై సోమవారం లింగంపేట్ ఎంపీడీవో నరేష్ అధికారులకు అవగాహన కల్పిం చారు.లింగంపేట్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అధికారులకు ఆయన అవగాహన కల్పించారు. నేటి నుండి లింగంపేట్ మండలంలోని 41 గ్రామపం చాయతీలలో గ్రామసభలు జరుగనున్న సందర్భంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా పథకాలపై గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజలు ఇచ్చే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నరేందర్,ఎంపిఓ మలహరి,వ్యవసాయ అధికారి అనిల్ కుమార్,గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మలేరియా డెంగ్యూ వ్యాధులపై కేంద్ర బృందం అవగాహన

సూర్య, లింగంపేట్



లింగంపేట్ మండల కేంద్రంలోని డెంగ్యూ మలేరియా వ్యాధులపై సోమవారం కేంద్ర బృందం సిబ్బందికి అవగాహన కల్పిం చారు.మండల కేంద్రంలో డెంగ్యూ వ్యాధి గురైన వారి గృహాలను కీటక జనిత వ్యాధుల కేంద్ర బృందం ఇంటింటికి తిరుగుతు వ్యాధులు రాకుండా తీసుకునే జాగ్రత్తలను తెలిపారు.ఇంటి పరిసరాల చుట్టు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి వైద్యులు రాధిక,కేంద్ర బృందం టెక్నికల్ అధికారి శ్రీనివాస్,సీనియర్ టెక్నీషియన్ హరిదత్తు, లింగంపేట్ వైద్య అధికారి హిమబిందు,వైద్య సిబ్బంది శ్రీనివాస్,రామ్ రెడ్డి,ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం

సూర్య రెంజల్




గ్రామాలలో నిర్వహించే గ్రామ సభలలో ఎటువంటి పొరపాట్లు లేకుండా సమా వేశాలను నిర్వహించాలని ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ అన్నారు.

సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాల అంశాలపై దరఖాస్తులు చేసుకున్న వారి యొక్క వివ రాలను గ్రామ సభలలో ప్రకటించాలన్నారు. దరఖాస్తులు చేసుకుని వారికి ప్రత్యేకంగా కౌంటర్లను ఏర్పాటు చేసి నమోదు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సూపర్డెంట్ శ్రీనివాస్, ఎంపీఓ రఫీ హైమద్, ఏపీఎం చిన్న య్య, ఈజీఎస్ ఏపిఓ రమణ, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకోవాలి

### - 2వార్డు మహిళా కౌన్సిలర్ మహేశ్వరి విద్యాసాగర్

సూర్య ఎల్లారెడ్డి

నూతన రేషన్ కార్డు, రేషన్ కార్డులో కొత్త కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుట, ఇందిరమ్మ ఇళ్లు , రైతు భరోసా కోసం ఎల్లారెడ్డి 2 వార్డు ప్రజలకై వార్డు సభ నిర్వహించి నూతన అప్లికేషన్లు స్వీకరించబడుటుందని. ఎల్లారెడ్డి మున్సిపాలిటీ రెండో వార్డు ప్రజలు పోచమ్మ గుడి లో నేడు మంగళవారం ఉదయం 9:00 గంటల నుండి నిర్వహించు వార్డ్ సభలో పాల్గొని ఇట్టి అవకాశం ఉపయోగించుకోగలరు అని రెండో వార్డ్ మహిళా కౌన్సిలర్ మంచిర్యాల మహేశ్వరి విద్యాసాగర్ కోరారు

## గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పై అవగాహన

సూర్య,లింగంపేట్




గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పై వర్డ్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు వర్డ్ స్వచ్ఛంద సంస్థ కమ్యూనిటీ కోఆర్డినేటర్ నిహారిక అవగాహన కల్పించారు. లింగంపేట్ మండలంలోని భవానిపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 8,9,10 తరగతుల విద్యార్థులకు కౌమార దశలో జరిగే మార్పులు, వ్యక్తి గత పరిశుభ్రత లైంగిక వ్యాధులు,ఆరోగ్యం,రక్త హీనత,బాల బాలికల రక్షణ కోసం ఉన్న చట్టాలపై వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశామని తెలిపారు.వర్డ్ స్వచ్ఛంద సంస్థ కమ్యూనిటీ కోఆర్డినేటర్ నిహారిక,నర్సింలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.